
# గ్రామ పంచాయతీ నిధులు, స్వంత ఆదాయవనరులను పెంపొందించుట



వి. సంజీవరావు, జి. సత్యవాణి, డి. ఆర్. మంజుల
ఫాకల్టీ మెంబర్స్, విస్తరణ శిక్షణా కేంద్రం,
బాపట్ల, సామర్లకోట, శ్రీకాళహస్తి,

# గ్రామ పంచాయతీ నిధి

- సెక్షన్ 74 – గ్రామ పంచాయతీకి వచ్చు వివిధ వసూళ్ళు
- గ్రామ పంచాయతీ ఆదాయ మార్గాలు



# ప్రభుత్వ వనరులు

| పన్నులు | పన్నేతరములు |
| --- | --- |
| • తప్పనిసరిగా విధించే పన్నులు<br>• ఐచ్ఛికంగా విధించే పన్నులు | • ఆదాయాన్నిచ్చే ఆస్తులు<br>• ఫీజులు మరియు రుసుములు |

# పన్ను & రుసుము

- **పన్ను:** ప్రజలు ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా చెల్లించే మొత్తం

  ఉదా: ఇంటి పన్ను, కొలగారం పన్ను, ప్రకటనలపై పన్ను మొదలైనవి

- **రుసుము లేదా ఫీజు:** ప్రభుత్వాలు అందించే సేవలకు ప్రతిఫలంగా చెల్లించే మొత్తం

  ఉదా: లైసెన్సు ఫీజు, అనుమతి రుసుములు, అపరాధ రుసుములు మొదలైనవి

# పన్నులు

| తప్పనిసరిగా విధించే పన్నులు | ఐచ్ఛికంగా విధించే పన్నులు |
| --- | --- |
| • ఇంటిపన్ను<br>• ఇంటిపన్నుపై వినియోగ ఛార్జీలు (సెక్షన్ 71)<br>  • నీటి పన్ను (20%)<br>  • లైటింగ్ పన్ను (5 – 10%)<br>  • డ్రైనేజి సెస్సు (10 – 15%)<br>  • లైబ్రరీ సెస్సు (8%)<br>• కొలగారం లేదా కాటా రుసుము<br>• ప్రకటనలపై పన్ను | • వ్యవసాయ భూమిపై పన్ను<br>• ఖాళీ స్థలాలపై పన్ను |

# పన్నేతరములు

## ఆదాయాన్నిచ్చే ఆస్తులు

1. రోజువారీ లేదా వారపు సంతలు/మార్కెట్లు
2. పశువధశాల లేదా కబేళ
3. బండ్ల స్టాండులు
4. చెట్ల ఫలసాయం
5. చేపల చెరువులు/ మంచినీటి చెరువులు
6. ఫెర్రీలు (రేవులు)
7. షాపింగ్ కాంప్లెక్సులు
8. పండుగలు & ఉత్సవాలు
9. పాత వస్తువులు
10. ఎండిపోయిన లేదా పడిపోయిన చెట్లు
11. పచ్చగడ్డి
12. కంపోస్టు మొదలైనవి

## ఫీజులు మరియు రుసుములు

1. లైసెన్సు ఫీజులు
2. యంత్ర స్థాపన రుసుములు
3. భవన నిర్మాణ & లే-అవుట్ ఫీజు
4. దహన, ఖనన వాటికల రుసుము
5. ఆక్రమణ రుసుము
6. సెల్ టవర్స్పై ఫీజు
7. ప్రైవేటు కుళాయి ఫీజు
8. బందెల దొడ్డి ఫీజు
9. లైసెన్సు లేని కుక్కలు/పందులకు ఫీజు
10. వారంటు/ జప్తు ఫీజు
11. అపరాధ రుసుములు, జరిమానాలు
12. ధృవపత్రాల జారీ ఫీజు మొదలైనవి

# ప్రభుత్వ కేటాయింపులు

- వృత్తి పన్ను (90%)
- వినోదపు పన్ను (60:40)
- సర్చార్జ్ ఆన్ స్టాంప్ డ్యూటీ (1.5%, క్వార్టర్)
- మినరల్ సెస్ (12:26:60)
- సీనరేజి ఫీజు (25:50:25)
- మెజిస్ట్రియల్ ఫైన్స్ (12%)

# ప్రభుత్వ గ్రాంట్లు

## రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు

- జనాభా గ్రాంటు (తలసరి రూ.4/-)
- మ్యాచింగ్ గ్రాంటు
- రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు
- సర్పంచ్ గౌరవ వేతనం
- ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు
- ఏకగ్రీవ పంచాయతీలు

## కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు

- కేంద్ర ఆర్థిక సంఘం నిధులు
- జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు
- MGNREGS నిధులు (90:10)

# విరాళాలు

సెక్షన్ – 51 ప్రకారం గ్రామ పంచాయతీ చేయవలసిన ఏ పనిని అయినా చేయుటకు విరాళాలను లేదా వాటికి సంబంధించిన ట్రస్టులను స్వీకరించవచ్చును.

- నీటి కుళాయి విరాళములు
- ప్రజా విరాళాలు
- కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ

# డిపాజిట్లు

డిపాజిట్ల ద్వారా వచ్చిన మొత్తం ఎప్పుడైనా సరే తిరిగి చెల్లించవలసి ఉంటుంది కనుక ఇది ఎప్పటికీ గ్రామ పంచాయతీ ఆదాయం కాదు.

- ఎన్నికల డిపాజిట్లు
- సెక్యూరిటీ డిపాజిట్లు
- ఎర్నెస్ట్ మనీ డిపాజిట్లు (2.5%)
- ఫర్దర్ సెక్యూరిటీ డిపాజిట్లు (2.5%)
- కాల దోషం పట్టిన డిపాజిట్లు – ఎవరూ క్లెయిమ్ చెయ్యని డిపాజిట్లను గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా సాధారణ నిధికి బదలాయించినప్పుడు మాత్రమే అది గ్రామ పంచాయతీ ఆదాయంగా భావించబడుతుంది.

# గ్రామ పంచాయతీ స్వంత ఆదాయవనరులను పెంపొందించుట

# గ్రామ పంచాయతీకి గల అధికారం

- ఆర్టికల్ – 243హెచ్ – ఆర్ధిక వనరులను సమకూర్చుకునే అధికారం .
- సెక్షన్ 45 (3) ప్రకారం గ్రామ పంచాయతీలు గ్రామ స్థాయిలో వనరులను సమీకరించుకోవాలి.
- విరాళాల స్వీకరణ (సెక్షన్ 51)
- వారసులు లేని ఆస్తులు (సెక్షన్ 54 & 55)
- గ్రామ పంచాయతీకి స్థిరాస్తిని ఏర్పరచుకొనుట (సెక్షన్ 59)
- పన్ను విధించే అధికారం (సెక్షన్ – 60)
- ప్రైవేటు మార్కెట్లకు లైసెన్సులు (సెక్షన్ 106, 127)
- గ్రామ పంచాయతీ విద్యుత్ వ్యాపారం చేయవచ్చును (సెక్షన్ 263)

# ఋణాలు

- స్థిరాస్తులను ఏర్పాటు చేసుకోవటానికి బ్యాంకు రుణాలు పొందవచ్చును.
  - ఆకర్షణీయమైన ప్రతిఫలాన్ని ఆర్జించు సముదాయాల నిర్మాణం
  - ఫల సాయాన్ని ఇచ్చే చెట్లు, పండ్ల తోటల పెంపకం
  - వ్యవసాయాధారిత ప్రాజెక్టులు
  - క్రొత్త మార్కెట్ల స్థాపన
  - ఆదాయాన్ని పెంపొందించు ఏదైనా ఇతర పథకం
- విద్యుత్ సంబంధిత ప్రాజెక్టులు - ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం “సోలార్ పాలసీ”

# ఋణాలు పొందుటకు నిబంధనలు

- జి.ఓ. ఏం. ఎస్. నెం. 136 తేదీ. 24.04.2003
- ప్రభుత్వ పూర్వానుమతి
- 25% పెట్టుబడి
- సాలీనా 15% ప్రతిఫలం
- తీసుకున్న తేదీ నుండి 8 సంవత్సరాల లోపు చెల్లింపు – వడ్డీతో సహా

# స్వంత ఆదాయవనరుల సమీకరణలో పేరు పొందిన పంచాయతీలు

- ఒడందుర్రై (తమిళనాడు) - పవన విద్యుత్
- రాలేగావ్ సిద్ధి (మహారాష్ట్ర) - సౌర విద్యుత్
- హివరే బజార్ (మహారాష్ట్ర) - సహజ వనరులు నిర్వహణ
- Film Presentation

# గ్రామ పంచాయతీ తీసుకోవలసిన చర్యలు

- ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీ పరిధిలో విధించి వసూలు చేయదగిన అన్ని రకాల పన్నులు, రుసుములను తప్పక విధించి, వసూలు చేయుట.
- ప్రతి మూడు సంవత్సరాలకు మార్కెట్లు/ పశువధశాలలు/ బండ్ల స్టాండులు/ ఫెర్రీలలో వసూలు చేసే రేట్లు మరియు గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించుబడుతున్న ప్రమాదకరమైన, నేరపూరితమైన వ్యాపారాలకు విధించే లైసెన్సు ఫీజులను సవరించటం.
- వేలం పాటల ద్వారా సక్రమమైన ఆదాయం పంచాయతీలకు వచ్చేలా చర్యలు తీసుకోవటం.


ధన్యవాదాలు